నేడు ప్రజావాణి కార్యాక్రమం

కేపీహెచ్‌బీకాలనీ, మే 11 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమలు, వీధిదీపాలు, ఇతర ఏ సమస్యలు ఉన్నా జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

ఎంపీ ఈటలను కలిసిన పులిగొల్ల


ఎంపీ ఈటలతో శ్రీనివాస్

అల్లాపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను బీజేపీ మేడ్చల్ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు పులిగొల్ల శ్రీనివాస్‌యాదవ్ ఆదివారం కలిశారు. లీలాద్రీ క్షేత్రంలో బీజేపి కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవానికి ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని సమస్యలు, పార్టీ పనితీరు, ఇతర అంశాలపై ఎంపీ రాజేందర్‌తో చర్చించినట్టు శ్రీనివాస్ తెలిపారు.

రాజీవ్ యువ వికాసం అర్జీల పరిశీలన

అల్లాపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైంది. యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. దీనికి అల్లాపూర్ డివిజన్ నుంచి మంచి స్పందన వచ్చింది. వందల సంఖ్యలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని కార్యాలయంలో అందించని వారికి స్వయంగా జీహెచ్‌ఎంసీ అధికారులు ఫోన్ చేస్తున్నారు. దరఖాస్తు ఫారం, ఆధార్, రేషన్, ఆదాయం, కులం, ఇతర పత్రాలు అందించాలని సూచిస్తున్నారు. అన్ని సజావుగా సాగితే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికి రాజీవ్ యువ వికాసం పథకం కింద రుణాలు మంజూరయ్యే అవకాశం ఉన్నట్టు సమాచారం.



సమావేశానికి హాజరైన తులసినగర్ సంక్షేమ సంఘం సభ్యులు

జూన్ 1న తులసినగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు

- **సర్వసభ్య సమావేశంలో తీర్మానించిన కార్యవర్గం**

అల్లాపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని తులసినగర్ సంక్షేమ సంఘానికి జూన్ 1న ఎన్నికలు నిర్వహించాలని కార్యవర్గం నిర్ణయించింది. తులసినగర్ కమ్యూనిటీహాల్‌లో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో కార్యవర్గ సభ్యులతో కలిసి 50 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ నెల 18, 19 తేదీలలో నామినేషన్ల స్వీకరణ, 21న నామినేషన్ల ఉపసంహరణ, అనంతరం జూన్ 1న పోలింగ్ నిర్వహించాలని కార్యవర్గం నిర్ణయించింది. సుమారు 500 మంది సభ్యులున్న తులసినగర్‌లో ఎన్నో ఏళ్ల అనంతరం సంక్షేమ సంఘానికి ఎన్నికలు జరగనుండడం స్థానికంగా చర్చనీయాంశమైంది.


శోభనాకాలనీ పార్టీ కార్యాలయం వద్ద కేకు కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు భిక్షపతి, పార్టీ నాయకులు

ఘనంగా కార్పొరేటర్ జన్మదిన వేడుకలు

ఫతేనగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు కంచి భిక్షపతి, డివిజన్ కో ఆర్డినేటర్ సురేందర్ నాయుడు ఆధ్వర్యంలో ఫతేనగర్ శోభనా కాలనీ పార్టీ కార్యాలయం వద్ద భారీ కేకు కట్ చేసి ప్రజలు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కాగా వేడుకలకు కార్పొరేటర్ సతీష్‌గౌడ్ దూరంగా ఉన్నారు. దేశం కోసం సైనికులు యుద్ధం చేస్తుంటే తాను వేడుకలు చేసుకోవడం సబబు కాదని కార్పొరేటర్ పేర్కొన్నారు.

నేడు భ్రమరాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు

చందానగర్, మే 11(ఆంధ్రజ్యోతి): చందానగర్ శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో భ్రమరాంబ అమ్మవారికి పౌర్ణమి సందర్భంగా సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విశేష పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ ఛైర్మన్ రమణమూర్తి తెలిపారు. విశేష పంచామృతాభిషేకం, అర్చనలు, చండీహోమం, మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు.

వైద్య రంగానికి వెలుగురేఖలు.. నర్సులు

నేడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

25ఏళ్లుగా సేవలు



నర్సింగ్ వృత్తిలో ఉన్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. 25ఏళ్లుగా నర్సుగా సేవలు అందిస్తున్నాను. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు వైద్యం అందించి వారు పూర్తిగా కోలుకున్నప్పుడు ఎంతో సంతోషంగా ఉంటుంది. కరోనా సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా గాంధీ ఆస్పత్రిలో సేవలు అందించా. **- యేసు కళ, నర్సింగ్ అధికారి, మూసాపేట పీహెచ్‌సీ**

వృత్తినే దైవంగా భావిస్తాం



నర్సింగ్ వృత్తినే దైవంగా భావిస్తాం. నైటింగేల్ ఫ్లారెన్స్ మాకు ఆదర్శం. డ్రెస్ వేసుకోగానే పూర్తిస్థాయి విధుల్లో నిమగ్నమైపోతాం. 26 ఏళ్లుగా నర్సుగా సేవలు అందిస్తున్నా. **- సవీనా హెరి జోసెఫ్, నర్సింగ్ అధికారి, మూడుచింతలపల్లి**

కూకట్‌పల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): ఒంటిపై తెల్లటి దుస్తులు.. తలకు చిన్న టోపీ.. చెరగని చిరునవ్వు.. ఆప్యాయమైన పలకరింపుతో ఆసుపత్రిలో రోగులకు వైద్యసేవలు అందించే నిస్వార్థ సేవకులే నర్సులు. ప్రతి రోగికి ఆసుపత్రిలో అడుగుపెడితే ముందుగా కనిపించేది డాక్టర్ కాదు నర్సులే. రోగులకు తల్లిలా..సోదరిలా సపర్యాలు చేసే మానవతా మూర్తులు. రోడ్డు ప్రమాద క్షతగాత్రులైనా.. పురిటి నొప్పులతో వచ్చే గర్భిణులైనా.. ఇతర ఏ అనారోగ్యంతో వచ్చిన ఆసుపత్రిలో తొలుత తోబుట్టువులా పలకరించేది వారే. నర్సింగ్ వృత్తికే హుందాతనం తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రపంచమంతా ప్రతి యేటా మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

నిస్వార్థ సేవకులు..

నర్సింగ్ వృత్తి అనేది ఉద్యోగం కంటే ఎక్కువ. ఇది ఒక త్యాగమార్గం. రోగి ఆరోగ్యం మెరుగుపడడానికి వైద్యులు ఎంత ముఖ్యమో.. నర్సులు అంతే ముఖ్యమూ. ప్రపంచమంతా కరోనాతో అతలాకుతలమైన సందర్భంలో వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కుటుంబసభ్యులకు నెలల తరబడి దూరంగా ఉంటూ వారు అందించిన సేవలు మరువలేనివి. ఎన్నో నిద్రలేని రాత్రులు.. మాస్కుల వెనుక కన్నీళ్లు దిగమింగుతూ వారు అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయి. ఇవన్నీ మానవతా విలువలకు గొప్ప ఉదాహరణలు. అలాంటి వారిని గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నర్సులకు అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు.


గాంధీలో రోగులకు సేవలందిస్తున్న నర్సులు



రోగులు కోలుకున్నప్పుడే సంతోషం



రకరకాల సమస్యలతో ఆస్పత్రిలో చేరి తిరిగి కోలుకున్న తర్వాత వారు ఇచ్చే ఆశీర్వాదాలే మాకు ఎంతో సంతోషానిస్తాయి. కత్తిమీదసాము లాంటి నర్సింగ్ వృత్తిలో ఓపిక ఎంతో అవసరం. 27 ఏళ్లుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలు అందిస్తున్నా. ఉస్మానియాలో సేవలు అందించా. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షురాలిగా కూడా పనిచేశాను. ప్రస్తుతం సంగారెడ్డి ఆస్పత్రిలో నర్సింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నాను. **- అనసూయ, నర్సింగ్ అధికారి, సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి**



ప్రాణాలకు తెగించి సేవలు

కరోనా సమయంలో తమ ప్రాణాలకు తెగించి రోగులకు వైద్య సేవలు అందించాం. ఈ వృత్తి నాకు ఎంతో సంతృప్తినిస్తోంది. ఆస్పత్రికి వచ్చే రోగులకు చికిత్సతో పాటు మనోధైర్యాన్ని కల్పిస్తున్నాం. 25 ఏళ్లుగా సేవలు అందిస్తున్నా. కోవిడ్ సమయంలో గాంధీ అస్పత్రిలో సేవలు అందించాను. చెస్ట్ ఆస్పత్రిలో పనిచేశాను. ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రిలో పనిచేస్తున్నాను. **- లతా జ్యోత్స్న, సీనియర్ నర్సింగ్ అధికారి, ఉస్మానియా ఆస్పత్రి**




స్వామివారికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి


స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ఘనంగా నరసింహ స్వామి జన్మనక్షత్ర పూజలు

హైదర్‌నగర్, మే 11(ఆంధ్రజ్యోతి): లక్ష్మీనరసింహ స్వామి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని లీలాద్రి క్షేత్రం, తులసీనగర్, ఆల్విన్‌కాలనీలో మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కల్యాణ మహోత్సవంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ రందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నిర్మించడంతో పాటు ప్రతి ఏడాది మూడు రోజుల పాటు కల్యాణం జరిపిస్తున్నందుకు మాధవరం కాంతారావుకు కృతజ్ఞలు తెలిపారు.

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో..

లక్ష్మీనరసింహ స్వామి జయంతి సందర్భంగా తులసీనగర్‌లోని స్వామివారి ఆలయంలో నిర్వహించిన కల్యాణమహోత్సవంలో ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంతారావు, సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, పోశెట్టిగౌడ్, సత్యనారాయణ, ఎస్.యాదగిరి, సత్యనారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎంఐజీకాలనీలోని రామాలయంలో..

ఖైల్‌కాలనీ, మే 11(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని మధుర భారతి రామానుజ దాస డాక్టర్ వేలేటి రవికుమారాచార్య స్వామి అన్నారు. నరసింహ జయంతి సందర్భంగా ఎంఐజీకాలనీలోని రామాలయంలో విశేష ఉత్సవాలు నిర్వహించారు. ఉదయం నిత్యపూజలతో పాటు నరసింహ ఉత్సవం వైభవంగా జరిగింది. సాయంత్రం నరసింహ అవతార వైభవం, రామాయణంలో నరసింహ తత్వంపై విశ్లేషించారు.

నాలాలో పేరుకుపోయిన చెత్త

- **ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

ఫతేనగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ దీన్‌దయాల్ నగర్‌లోని నాలా చెత్తాచెదారంతో నిండిపోతోంది. కొందరు పరిశ్రమల నిర్వాహకులు తమ పరిశ్రమలకు సంబంధించిన వ్యర్థాలను నాలాలోకి వదులుతున్నారు. అంతేగాకుండా థర్మాకోల్, ప్లాస్టిక్ కవర్లను కూడా నాలాలో వేస్తుండడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. నాలాలో పేరుకుపోయిన చెత్త కల్వర్టు వద్ద జామై నీరు పోలేని పరిస్థితి నెలకొంది. దుర్గంధం వెదజల్లుతోందని, ఇంట్లో ఉండలేని పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి నాలాలో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు నాలా పూడిక తీత పనులను వెంటనే చేపట్టాలని బస్తీవాసులు జీహెచ్‌ఎంసీ అధికారులను, కార్పొరేటర్‌ను కోరుతున్నారు.


దీనదయాల్‌నగర్ నాలా కల్వర్టు వద్ద పేరుకుపోయిన చెత్తా చెదారం, వ్యర్థ పదార్థాలు

కంపు భరించలేకపోతున్నాం

చీకటిపడితే చాలు స్థానికంగా ఉన్న పరిశ్రమల నిర్వాహకులు వ్యర్థ రసాయనాలను, చెత్తా చెదారాన్ని నాలాల్లో వేస్తున్నారు. దీంతో దుర్వాసన వస్తోంది. ఇంట్లో ఉండలేని పరిస్థితి నెలకొంటోంది. జీహెచ్‌ఎంసీ అధికారులు వెంటనే స్పందించి నాలాలో పేరుకుపోతున్న చెత్తను తొలగించాలి.

- మహేందర్, దీన్‌దయాల్ నగర్ బస్తీ మాజీ అధ్యక్షుడు

బాలానగర్ ఏసీపీగా నరేశ్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న నరేశ్‌రెడ్డి

బాలానగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ ఏసీపీగా పింగళి నరేశ్‌రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. బాలానగర్ ఏసీపీగా పనిచేసిన హనుమంతారావు అడిషనల్ డీసీపీగా పదోన్నతి పొంది డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేశారు. 1991వ బ్యాచ్‌కు చెందిన నరేశ్‌రెడ్డి వరంగల్, ఖమ్మం ప్రాంతాలలో సీఐగా, బేగంపేట ఏసీపీగా పనిచేశారు. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ విభాగంలో పని చేస్తున్న నరేశ్‌రెడ్డి బాలానగర్ ఏసీపీగా బదిలీపై వచ్చారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. పౌర ఆధారిత పోలీసింగ్ సేవలు, ప్రజా భద్రత సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని నూతన ఏసీసీ నరేశ్‌రెడ్డి తెలిపారు.

బోరబండ ఎంఎంటీఎస్ రైల్వే సమాచారం

అల్లాపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా (వయా సికింద్రాబాద్) వైపునకు వెళ్లే రైల్వే సమాచారాన్ని అధికారులు ఆదివారం వెల్లడించారు. ++ గుర్తు కలిగినవి సోమవారం నుంచి శుక్రవారం వరకు, && గుర్తు కల్గినవి కొత్తగా, అంటే ఏప్రిల్ 20 నుంచి పునరుద్ధరించినవి. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. రైలు రద్దు, సమయసూచికలో మార్పులకు స్టేషన్‌లో సంప్రదించాలని చెప్పారు.

లింగంపల్లి:
ఉదయం 05:57,06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12, మధ్యాహ్నం 12:01&&
సాయంత్రం 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++, రాత్రి 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++, అర్ధరాత్రి 00:17

ఫలక్‌నుమా:
ఉదయం 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&
సాయంత్రం 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36, రాత్రి 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్‌కు:
ఉదయం 07:20, 08:15, 10:05
సాయంత్రం 16:20++&&, 17:30, 19:10, రాత్రి 20:13, 29:25

మేడ్చల్‌కు: ఉదయం 10:26, సాయంత్రం 18:46

ఘట్‌కేసర్‌కు: సాయంత్రం 17:36

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, మే 11 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జీమిర్చి 28, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజీ 13, బీన్స్ 125, క్యారెట్ 25, గోబిపువ్వు 23, దొండకాయ 25, చిక్కుడుకాయ 55, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 21, క్యాప్సికం 47, ఆలుగడ్డ 25, కీర 28, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ 18, కంద 80, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 18, మామిడి కాయ 15-20, అరటికాయ 9-11, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడదుంప 30, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పైన పేర్కొన్న ధరలు నేటి ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.

హోటల్ బీరువాలోని డబ్బులు చోరీ

హైదర్‌నగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): హోటల్ బీరువాలో దాచిపెట్టిన నగదు చోరీ అయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్టాప్‌లో కోమలిఫుడ్ కోర్టు హోటల్‌ను సీరం ధనరాజ్ గుప్తా నడిపిస్తున్నాడు. రోజు వారి మాదిరిగానే శనివారం రాత్రి రూ.70వేలను బీరువాలో పెట్టి తాళం వేసి వెళ్లాడు. ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో హోటల్‌కు వచ్చి చూడగా బీరువా తాళం పగులగొట్టి ఉంది. అందులోని డబ్బు లేదు. గుర్తు తెలియని వ్యక్తి హోటల్‌లోకి ప్రవేశించి సీసీ కెమెరా వైర్లు కట్ చేసి డబ్బు దొంగలించినట్టు పోలీసులు గుర్తించారు. ధన్‌రాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవం

హైదర్‌నగర్, మే 11(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీలోని భూదేవిహిల్స్‌లో ఉన్న పెద్దమ్మ తల్లి బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు అందరి మీద ఉండాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు. సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, పోశెట్టిగౌడ్ పాల్గొన్నారు.


బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

వైభవంగా ఆలయ గాలిగోపురం ప్రారంభోత్సవం


గాలిగోపురం ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, తదితరులు

హైదర్‌నగర్, మే 11(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ శ్రీనివాసకాలనీలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర అభయాంజనేయ స్వామి దేవస్థానంలో నూతనంగా ఏర్పాటు చేసిన గాలి గోపురాన్ని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్‌టెక్స్ సంస్థల ఛైర్మన్ వర్మ, లక్ష్మీ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ఎస్.సుబ్బరాజు, వేణుగోపాల్ రాజ్, నవీన్, నాయుడు, వర్మ పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి కార్యక్రమం

చందానగర్, మే 11(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని చందానగర్ మున్సిపల్ కార్యాలయ ఉపకమిషనర్ పి.మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి ఉంటుందని, ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రం అందజేసి పరిష్కరించుకో వచ్చన్నారు.

శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో..

గచ్చిబౌలి, మే 11(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో నేడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉప కమిషనర్ ప్రశాంతి తెలిపారు. సర్కిల్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

నేడు ఉత్తమ నర్సులకు పురస్కారాల అందజేత

చందానగర్, మే 11(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం లింగంపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని అసోసియేషన్ డైరెక్టర్ మల్లేష్ తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ఉంటుందని, శేరిలింగంపల్లిలో ఉత్తమ వైద్య సేవలు అందించిన నర్సులకు పురస్కారాలు అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు


హనుమత్ వాహనంపై కొలువుదీరిన స్వామివారు

భెల్‌కాలనీ, మే 11(ఆంధ్రజ్యోతి): బెల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర, యోగేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో ఉన్న లక్ష్మీనరసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా ఆదివారం నిత్య పూజలతో పాటు విశేష హోమాలు జరిగాయి. ప్రాతఃకాల ఆరాధన, సేవాకాలం, శాంతి పాఠం, వేదవిన్నపం, ద్వారతోరణ పూజ, నిత్యహోమం, మూలమంత్ర మూర్తి మంత్రహోమం, నిత్యపూర్ణాహుతి, బలిహరణ, మంగళాశసనం నిర్వహించారు. స్వామివారికి లక్షమల్లెలతో విశేషపూజలు చేశారు. దేవాలయ ప్రాంగణంలో గల యాగశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. హనుమత్‌వాహనంపై ఉత్సవమూర్తులను ఊరేగించారు. సోమవారం నిత్యపూజలు, అభిషేకాలు, హోమాలతో పాటు స్వామివారి దివ్యకల్యాణం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

నేడు భ్రమరాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు

చందానగర్, మే 11(ఆంధ్రజ్యోతి): చందానగర్ శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయ ప్రాంగణంలోని భ్రమరాంబ అమ్మవారికి పౌర్ణమి సందర్భంగా సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విశేష పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ రమణమూర్తి తెలిపారు. విశేష పంచామృతాభిషేకం, అర్చనలు, చండీహోమం, మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు.


బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం

హైదర్‌నగర్, మే 11(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని భూదేవిహిల్స్‌లో ఉన్న పెద్దమ్మ తల్లి నాభిశిల(బొడ్రాయి) ప్రతిష్ఠ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు అందరి మీద ఉండాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, పోశెట్టిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


గాలిగోపురం ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తదితరులు

ఘనంగా ఆలయ గాలిగోపురం ప్రారంభోత్సవం

హైదర్‌నగర్, మే 11(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ శ్రీనివాసకాలనీలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర అభయాంజనేయ స్వామి దేవస్థానంలో నూతనంగా ఏర్పాటు చేసిన గాలిగోపురాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, వర్‌టెక్స్ సంస్థల చైర్మన్ వర్మ, లక్ష్మీ దంపతులు హాజరయ్యారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ఎస్.సుబ్బరాజు, వేణుగోపాల్‌రాజ్, నవీన్, నాయుడు, వర్మ తదితరులు పాల్గొన్నారు.


సురభి కాలనీలో ప్రధాన రహదారిపై పారుతున్న మురుగు నీరు

మురుగు సమస్యను పరిష్కరించండి

చందానగర్, మే 11(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలో ప్రధాన రహదారిపై డ్రైనేజీ మురుగు పారుతోంది. ఈ మార్గంలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. దుర్వాసనను భరించలేకపోతున్నామని వాహనదారులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

పాలిసెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

రాయదుర్గం, మే 11(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్, అగ్రికల్చర్ కోర్సులలో అడ్మిషన్ల కోసం నిర్వహించే పాలిసెట్ పరీక్ష ఈ నెల 13న నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని గచ్చిబౌలి ఏరియా కోఆర్డినేటర్, రాయదుర్గంలోని గవర్నమెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ షేక్ ఇక్బాల్ హుస్సేన్ తెలిపారు. రాయదుర్గంలోని లెదర్ ఇనిస్టిట్యూట్, గచ్చిబౌలి పీజేఆర్ నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మణికొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నార్సింగ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాయదుర్గం మధురానగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. మొత్తం 1,133 మంది పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు.

నాలాల్లో పూడిక తీసేదెప్పుడు?

- వ్యర్థాలతో పూడుకుపోయిన శేరిలింగంపల్లి ప్రధాన నాలాలు
- మరోవైపు ఆక్రమణలతో కుంచించుకుపోయిన వైనం
- వర్షాకాలంలో ముంపు బారిన పడతామని స్థానికుల్లో ఆందోళన
- ఆక్రమణలు తొలగించి పూడికతీత పనులు చేపట్టాలని విజ్ఞప్తి


మట్టికుప్పలతో సగానికి కుంచించుకుపోయిన లింగంపల్లి ప్రధాన నాలా


హనుమాన్ దేవాలయం వద్ద ప్రధాన నాలాలో పెరిగిన మొక్కలు


నిర్మాణ వ్యర్థాలతో నిండిన ఔట్‌లెట్‌లు

భెల్‌కాలనీ, మే 11 (ఆంధ్రజ్యోతి): చిన్నపాటి చినుకు పడితే పొంగిపొర్లే ప్రధాన నాలాల్లో ఇప్పటి వరకు పూడికతీత పనులు చేపట్టకపోవడంతో వర్షాకాలంలో ముంపు సమస్య ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శేరిలింగంపల్లి ప్రధాన నాలా విస్తరణ పనులు ప్రారంభమైనప్పటికీ పనులు నత్తనడకన జరుగుతుండగా.. లింగంపల్లి చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ కింద ఉన్న నాలా ఔట్‌లెట్ నిర్మాణ వ్యర్థాలతో పూడుకుపోయింది. ఇప్పటికే అకాల వర్షాలతో నాలాల్లో నీరు చేరింది. ప్రధాన నాలా పూడుకుపోవడంతో మురుగు రోడ్లపై పారుతోంది. పరిస్థితి ఇలానే ఉంటే వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు నీట మునిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన ప్రాంతాలలో నాలాలు, చెరువుల్లో తక్షణమే పూడికతీత పనులు చేపట్టాలని కోరుతున్నారు. మరోవైపు శేరిలింగంపల్లి పరిధిలోని అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. కొన్ని చోట్ల డ్రైనేజీలు శిథిలావస్థకు చేరుకున్నాయి.

ప్రధాన నాలాల్లో నిర్మాణ వ్యర్థాలు

లింగంపల్లి చౌరస్తాలోని ప్రధాన నాలా నిర్మాణ వ్యర్థాలు, మట్టికుప్పలతో కుంచించుకుపోయింది. ఫ్లైఓవర్ నిర్మాణ సమయంలో నాలాకు ఆనుకుని వ్యర్థాలను వేయడంతో నాలా పూడుకుపోయింది. నాలా ఔట్‌లెట్‌ను తవ్విన సిబ్బంది తిరిగి పూర్తిస్థాయిలో నిర్మించకపోవడంతో ఫ్లైఓవర్ కింద ఉన్న ఔట్‌లెట్ సగం వరకు పూడుకుపోయింది. ఇప్పటికే చాలాచోట్ల నాలాలు ఆక్రమణకు గురికావడంతో వాటి రూపురేఖలు మారిపోయాయి. ఈ క్రమంలో భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాలు ముంపు బారిన పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాలాల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, పూడికతీత పనులు చేపట్టి ముంపు సమస్య తలెత్తకుండా చూడాలని ప్రజలు ప్రజలు కోరుతున్నారు.


స్వామివారికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి


స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ఘనంగా నరసింహ స్వామి జన్మనక్షత్ర పూజలు

హైదర్‌నగర్, మే 11(ఆంధ్రజ్యోతి): లక్ష్మీనరసింహ స్వామి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని లీలాద్రి క్షేత్రం, తులసీనగర్, ఆల్విన్‌కాలనీలో మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కల్యాణ మహోత్సవంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ రందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నిర్మించడంతో పాటు ప్రతి ఏడాది మూడు రోజుల పాటు కల్యాణం జరిపిస్తున్నందుకు మాధవరం కాంతారావుకు కృతజ్ఞలు తెలిపారు.

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో..

లక్ష్మీనరసింహ స్వామి జయంతి సందర్భంగా తులసీనగర్‌లోని స్వామివారి ఆలయంలో నిర్వహించిన కల్యాణమహోత్సవంలో ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంతారావు, సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, పోశెట్టిగౌడ్, సత్యనారాయణ, ఎస్.యాదగిరి, సత్యనారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎంఐజీకాలనీలోని రామాలయంలో..

భెల్‌కాలనీ, మే 11(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని మధుర భారతి రామానుజ దాస డాక్టర్ వోలేటి రవికుమారాచార్య స్వామి అన్నారు. నరసింహ జయంతి సందర్భంగా ఎంఐజీకాలనీలోని రామాలయంలో విశేష ఉత్సవాలు నిర్వహించారు. ఉదయం నిత్యపూజలతో పాటు నరసింహ ఉత్సవం వైభవంగా జరిగింది. సాయంత్రం నరసింహ అవతార వైభవం, రామాయణంలో నరసింహ తత్వంపై విశ్లేషించారు.

తెలుగు వికీపీడియాలో బత్తిని వినయ్ రికార్డు

- 13వేలకు పైగా వ్యాసాలు పూర్తి
- వినయ్‌ను సన్మానించిన మంత్రి పొన్నం ప్రభాకర్


వినయ్‌కుమార్‌ను సత్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

రవీంద్రభారతి, మే 11(ఆంధ్రజ్యోతి): తెలుగు వికీపీడియాలో 13 వేలకు పైగా వ్యాసాలు రాసి మొదటి స్థానంలో నిలిచిన బత్తిని వినయ్‌కుమార్‌గౌడ్‌ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనంగా సన్మానించారు. ఇటీవల తిరుపతిలో జరిగిన తెవికీ పండుగ 2025లో తెలుగు వికీపీడియా చరిత్రలో తొలిసారి పది వేలకు పైగా వ్యాసాలు రాసిన తొలి వికీపీడియన్‌గా గుర్తించి వీకీ రాకెట్ బిరుదును ప్రదానం చేసి నిర్వాహకులు సన్మానించారు. 13వేలు వ్యాసాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలుగు వికీపీడియాలో తెలంగాణకు సంబంధించిన అనేక వ్యాసాలు రాసి, రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, కళలు, సాహిత్యం, రాజకీయ తదితర అంశాలకు సంబంధించిన విజ్ఞానాన్ని విస్తృతంగా వ్యాప్తి చేస్తూ భావి తరాలకు మన రాష్ట్ర చరిత్రను పరిచయం చేస్తున్న వినయ్‌కుమార్ కృషి అభినందనీయమన్నారు. బత్తిని వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. మంత్రి ప్రోత్సాహం తనపై మరింత బాధ్యత పెంచిందని, తనను గుర్తించి సన్మానించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, తెవికీ సముదాయానికి వినయ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంది అవార్డు గ్రహీత, సీనియర్ జర్నలిస్టు పొన్నం రవిచంద్ర, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎప్‌సెట్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ


343వ ర్యాంకు సాధించిన ప్రణవి

రాయదుర్గం, మే 11(ఆంధ్రజ్యోతి): ఆదివారం ప్రకటించిన ఎప్‌సెట్ ఫలితాల్లో గౌలిదొడ్డిలోని గురుకుల బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని డి.ప్రణవి అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 343వ ర్యాంకు సాధించింది. కళాశాలకు చెందిన 103 మంది విద్యార్థినులు ఎప్‌సెట్ రాయగా, అందరూ క్వాలిఫై అయ్యారని ప్రిన్సిపాల్ కల్పన తెలిపారు. ఎంపీసీ విభాగంలో హెచ్.అమృత 2,590 ర్యాంకు, డి.తేజస్విని 3,236 ర్యాంకు, పి.నిహారిక 4,434 ర్యాంకు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారని ప్రిన్సిపాల్ వెల్లడించారు.

బాలుర కళాశాలలో..

రాయదుర్గం, మే 11(ఆంధ్రజ్యోతి): ఎప్‌సెట్ ఫలితాల్లో గౌలిదొడ్డిలోని బాలుర గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. కళాశాల నుంచి 170 మంది పరీక్ష రాయగా, 142 మంది విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించినట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కల్పన, వైస్ ప్రిన్సిపాల్ గణేష్ తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో కె.చరణ్ 3,549 ర్యాంకు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడు. శ్రీనివాస్ 3,574, యోగేంద్ర 4,900 ర్యాంకు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో డి.మహదేవ్ 177వ ర్యాంకు సాధించాడు. రోహిత్ 184, మూర్తి 249 ర్యాంకులు కైవసం చేసుకున్నారు.


ర్యాలీలో పాల్గొన్న వాకర్స్

అమర జవాన్లకు నివాళి


గచ్చిబౌలి, మే 11(ఆంధ్రజ్యోతి): పాకిస్థాన్‌తో యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో మృతిచెందిన వీరజవాన్లకు, సామాన్య పౌరులకు బొటానికల్ గార్డెన్ వాకర్స్ ఆదివారం ఉదయం శ్రద్ధాంజలి ఘటించారు. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గార్డెన్ నుంచి కొత్తగూడ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దేశం ప్రాణాలర్పించిన వీరజవాన్ల కటుంబాలకు దేశం అండగా ఉంటుందన్నారు. ర్యాలీలో పాల్గొన్న వారంతా భారత్ మాతాకీ జై అంటూ నినదించారు.

హోటల్ బీరువాలోని డబ్బులు చోరీ

హైదర్‌నగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): హోటల్ బీరువాలో ఉన్న నగదు చోరీకి గురైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్టాప్‌లో కోమలిఫుడ్ కోర్టు హోటల్‌ను సీరం ధనరాజ్ గుప్తా నడిపిస్తున్నాడు. రోజు వారి మాదిరిగానే శనివారం రాత్రి రూ.70 వేలను బీరువాలో పెట్టి తాళం వేసి వెళ్లాడు. ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో హోటల్‌కు వచ్చి చూడగా బీరువా తాళం పగులగొట్టి ఉంది. అందులోని డబ్బు లేదు. గుర్తు తెలియని వ్యక్తి హోటల్‌లోకి ప్రవేశించి సీసీ కెమెరా వైర్లు కట్ చేసి డబ్బు దొంగిలించినట్లు పోలీసులు గుర్తించారు. ధన్‌రాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

వైద్య రంగానికి వెలుగురేఖలు.. నర్సులు

నేడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



25 ఏళ్లుగా సేవలు



నర్సింగ్ వృత్తిలో ఉన్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. 25ఏళ్లుగా నర్సుగా సేవలందిస్తున్నాను. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు వైద్యం అందించి వారు పూర్తిగా కోలుకున్నప్పుడు ఎంతో సంతోషంగా ఉంటుంది. కరోనా సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా గాంధీ ఆస్పత్రిలో సేవలు అందించా. **- యేసు కళ, నర్సింగ్ అధికారి, మూసాపేట పీహెచ్‌సీ**

వృత్తినే దైవంగా భావిస్తాం



నర్సింగ్ వృత్తినే దైవంగా భావిస్తాం. నైటింగేల్ ఫ్లొరెన్స్ మాకు ఆదర్శం. డ్రెస్ వేసుకోగానే పూర్తిస్థాయి విధుల్లో నిమగ్నమైపోతాం. 26 ఏళ్లుగా నర్సుగా సేవలు అందిస్తున్నా. **- సవీనా హెరిజోసెఫ్, నర్సింగ్ అధికారి, మూడుచింతలపల్లి**

కూకట్‌పల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): ఒంటిపై తెల్లటి దుస్తులు.. తలకు చిన్న టోపీ.. చెరగని చిరునవ్వు.. ఆప్యాయమైన పలకరింపుతో ఆసుపత్రిలో రోగులకు వైద్యసేవలు అందించే నిస్వార్థ సేవకులే నర్సులు. ప్రతి రోగికి ఆసుపత్రిలో అడుగుపెడితే ముందుగా కనిపించేది డాక్టర్ కాదు నర్సులే. రోగులకు తల్లిలా..సోదరిలా సపర్యలు చేసే మానవతా మూర్తులు. రోడ్డు ప్రమాద క్షతగాత్రులైనా.. పురిటి నొప్పులతో వచ్చే గర్భిణులైనా.. ఇతర ఏ అనారోగ్యంతో వచ్చినా ఆసుపత్రిలో తొలుత తోబుట్టువులా పలకరించేది వారే. నర్సింగ్ వృత్తికే హుందాతనం తెచ్చిన ఫ్లొరెన్స్ నైటింగేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రపంచమంతా ప్రతి ఏటా మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

నిస్వార్థ సేవకులు..

నర్సింగ్ వృత్తి అనేది ఉద్యోగం కంటే ఎక్కువ. ఇది ఒక త్యాగమార్గం. రోగి ఆరోగ్యం మెరుగుపడడానికి వైద్యులు ఎంత ముఖ్యమో.. నర్సులూ అంతే ముఖ్యం. ప్రపంచమంతా కరోనాతో అతలాకుతలమైన సందర్భంలో వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కుటుంబసభ్యులకు నెలల తరబడి దూరంగా ఉంటూ వారు అందించిన సేవలు మరువలేనివి. ఎన్నో నిద్రలేని రాత్రులు.. మాస్కుల వెనుక కన్నీళ్లు దిగమింగుతూ వారు అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయి. ఇవన్నీ మానవతా విలువలకు గొప్ప ఉదాహరణలు. అలాంటి వారిని గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నర్సులకు అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు.


గాంధీలో రోగులకు సేవలందిస్తున్న నర్సులు

రోగులు కోలుకున్నప్పుడే సంతోషం



రకరకాల సమస్యలతో ఆస్పత్రిలో చేరి తిరిగి కోలుకున్న తర్వాత వారు ఇచ్చే ఆశీర్వాదాలే మాకు ఎంతో సంతోషానిస్తాయి. కత్తిమీదసాము లాంటి నర్సింగ్ వృత్తిలో ఓపిక ఎంతో అవసరం. 27 ఏళ్లుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలు అందిస్తున్నా. ఉస్మానియాలో సేవలు అందించా. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షురాలిగా కూడా పనిచేశాను. ప్రస్తుతం సంగారెడ్డి ఆస్పత్రిలో నర్సింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నా. **- అనసూయ, నర్సింగ్ అధికారి, సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి**



ప్రాణాలకు తెగించి సేవలు

కరోనా సమయంలో తమ ప్రాణాలకు తెగించి రోగులకు వైద్య సేవలు అందించాం. ఈ వృత్తి నాకు ఎంతో సంతృప్తినిస్తోంది. ఆస్పత్రికి వచ్చే రోగులకు చికిత్సతో పాటు మనోధైర్యాన్ని కల్పిస్తున్నాం. 25 ఏళ్లుగా సేవలు అందిస్తున్నా. కోవిడ్ సమయంలో గాంధీ ఆస్పత్రిలో సేవలు అందించాను. చెస్ట్ ఆస్పత్రిలో పనిచేశాను. ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రిలో పనిచేస్తున్నాను. **- లతా జ్యోత్స్న, సీనియర్ నర్సింగ్ అధికారి, ఉస్మానియా ఆస్పత్రి**



నేటి 'ప్రజావాణి'ని సద్వినియోగం చేసుకోండి

● గాజులరామారం సర్కిల్ డీసీ మల్లారెడ్డి



కుత్బుల్లాపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ (డీసీ) మల్లారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండి ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంటారన్నారు. ప్రజలు తప్పకుండా సమస్యలను వివరించి దరఖాస్తు చేస్తే అత్యవసరమైన వాటిని సత్వరం పరిష్కరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

వీరజవాన్ల త్యాగాన్ని దేశం మరచిపోదు: సీఐటీయూ

షాపూర్‌నగర్, మే 11(ఆంధ్రజ్యోతి): పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ, ఆపరేషన్ సిందూర్‌కు మద్దతు సీఐటీయూ ఆధ్వర్యంలో షాపూర్‌నగర్ రైతుబజార్ నుంచి షాపూర్‌నగర్ గాజులరామారం చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం యుద్ధంలో అమరులైన వీర జవాన్లు మురళీ నాయక్, నవీన్‌యాదవ్‌ల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు కీలుకాని లక్ష్మణ్, సీనియర్ నాయకుడు కామ్రేడ్ బి. సత్యం మాట్లాడుతూ, దేశం కోసం ప్రాణాలను అర్పించిన వీరజవాన్ల త్యాగాన్ని దేశం ఎప్పటికీ మరచిపోదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కమిటీ నాయకులు కె.శ్రీను, రావుల స్వాతి, కలీల్, గోపాల్, శంకర్, షఫీ, సాదులు, వజీర్, నాగరాజు, మల్లారెడ్డి, దుర్గానాయక్‌లు పాల్గొన్నారు.



జాతీయజెండా, వీరజవాన్ల ఫొటోలతో ర్యాలీ నిర్వహిస్తున్న కాలనీవాసులు

అమర జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని ర్యాలీ

పేట్‌బషీరాబాద్, మే 11(ఆంధ్రజ్యోతి): దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి వీరమరణం పొందిన ఇద్దరు జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని సుభాష్‌నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయిక్‌నగర్‌లో కాలనీ వాసులు, నాయకులు ర్యాలీని నిర్వ హించారు. అంతకుముందు కాలనీలోని పెద్దమ్మ, పోచమ్మతల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీస్సులు భారత సైన్యంపై ఉండాలని మొక్కుకొన్నారు. అనంతరం "జైభారత్.. ఉగ్రవాదం నశించాలి.. పాకిస్తాన్ డౌన్‌డౌన్" అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, వెంకట శేషాచారి, వై. రాజగోపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్యాం, చైతన్య, ప్రభాకర్‌రెడ్డి, మురళీ .దర్‌రెడ్డి, ప్రసాద్, రాజబాబు, క్రిష్ణంరాజు, శ్రీధర్, శ్రీనివాస్, సంధ్య, శోభ నాగలక్ష్మి, చిన్నారులు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు

పేట్‌బషీరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డినగర్ డివిజన్‌లోని అభయాంజనేయస్వామి ఆలయ దశమ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నా యి. ఆదివారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యుల పాల్గొన్నారు.

తెలుగు వికీపీడియాలో బత్తిని వినయ్ రికార్డు



వినయ్‌ను సన్మానిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

రవీంద్ర భారతి, మే 11(ఆంధ్రజ్యోతి): తెలుగు వికీపీడియాలో 13 వేలకు పైగా వ్యాసాలు రాసి మొదటి స్థానంలో నిలిచిన బత్తిని వినయ్‌కుమార్‌గౌడ్‌ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనంగా సన్మానించారు. ఇటీవల తిరుపతిలో జరిగిన తెవికీ పండగ 2025లో తెలుగు వికీపీడియా చరిత్రలో తొలిసారి పది వేలకు పైగా వ్యాసాలు రాసిన తొలి వికీపీడియన్‌గా గుర్తించి వికీ రాకెట్ బిరుదును ప్రదానం చేసి నిర్వాహకులు సన్మానించారు. 13వేలు వ్యాసాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సన్మానించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలుగు వికీపీడియాలో తెలంగాణకు సంబంధించిన అనేక వ్యాసాలు రాసి, రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, కళలు, సాహిత్య, రాజకీయ తదితర అంశాలకు సంబంధించిన విజ్ఞానాన్ని విస్తృతంగా వ్యాప్తి చేస్తూ భావితరాలకు మన రాష్ట్ర చరిత్రను పరిచయం చేస్తున్న వినయ్‌కుమార్ కృషి అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో నంది అవార్డు గ్రహీత, సీనియర్ జర్నలిస్టు పొన్నం రవిచంద్ర, బోలి చెటో ఫౌండేషన్ నిర్వాహకుడు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం

షాపూర్‌నగర్, మే 11(ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్ నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్ష్మీనరసింహ స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అ నంతరం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. స్వామివారి కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. కార్యక్రమంలో పి.శ్రీనివాస్‌యాదవ్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేణుయాదవ్, డివిజన్ అధ్యక్షుడు విజయ్‌రామిరెడ్డి, పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



చిత్తారమ్మను దర్శించుకున్న శ్రీశైలంగౌడ్

మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ ఆదివారం వేయూరి రాములుగౌడ్‌తో కలిసి గాజులరామారంలోని చిత్తారమ్మ ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో వేమూరి రాములు గౌడ్‌ను శ్రీశైలంగౌడ్ శాలువాతో సత్కరించార

సమస్యల సుడిగుండంలో 'కుత్బుల్లాపూర్'



పద్మానగర్‌లో శిథిలమైన రోడ్డు

- ధ్వంసమైన రోడ్లు, అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థ
- వీధికుక్కల బెడద
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



ప్రసూననగర్‌లో లీకవుతున్న మురుగునీరు

కుత్బుల్లాపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ సమస్యల సుడిగుండంలో కొట్టిమిట్టాడుతోంది. ఎక్కడ చూసినా గుంతలు పడి కంకర తేలిన రోడ్లు, ధ్వంసమైన మ్యాన్‌హోళ్లు, రోడ్డుపై పారుతున్న మురుగునీరు, స్వైర విహారం చేస్తున్న వీధి కుక్కలు తదితర సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. ఒకట్రెండు కాదు.. ప్రతి కాలనీలో ఏదో ఒక సమస్య దర్శనమిస్తోంది. అన్ని కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకొనే ప్రజాప్రతినిధులు ఒక్కసారి కూడా తమ కాలనీకి వచ్చిపోయింది లేదని, నిత్యం కాలనీలు, బస్తీల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు కూడా ఏనాడూ తమ ప్రాంతంలో పర్యటించిన పాపాన పోవడంలేదని పలు కాలనీలు, బస్తీల ప్రజలు ఆరోపిస్తున్నారు.

మచ్చుకు కొన్ని ప్రాంతాల్లో..

- పద్మానగర్ ఫేజ్-210 నుంచి 215వ రోడ్డు కంకర తేలి గుంతలుగా మారింది. వర్షమొస్తే నీరు నిలుస్తోంది.
- పద్మానగర్ రింగు రోడ్డు నుంచి సుచిత్ర వెళ్లే బ్యాంక్ కాలనీ రోడ్డు పక్కన ఓ భారీ చెట్టు గతేడాది కూలిపోయింది. అయితే, కేవలం కొమ్మలను తొలగించి మొదలును అలాగే వదిలేశారు. రాత్రి సమయంలో వాహనదారులు దానిని ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు.
- ఎంఎన్‌రెడ్డినగర్ నుంచి ప్రసూనగర్ వెళ్లే రోడ్డులో మ్యాన్‌హోల్ పైకప్పు కుంగిపోయింది. వాహనాలు వెళ్లే సమయంలో అది లోపలికి పడిపోయి ప్రమాదాలు జరిగే అవకాశముంది.
- ఎంఎన్‌రెడ్డినగర్ ఈస్ట్ రోడ్డులో మ్యాన్‌హోల్ శిథిలమైంది.
- ప్రసూనగర్, న్యూవివేకానందనగర్ రోడ్డులో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్‌లో చెత్త చేరి పూడికపోవడంతో మురుగు ముందుకు సాఫీగా వెళ్లక నిత్యం లీకేజీ అవుతోంది.
- ప్రసూననగర్ రాజరాజేశ్వరి నిలయం ఎదురుగా ఇంటి నెంబర్ 8-150 రోడ్డులో డ్రైనేజీ లీకవుతోంది.
- బాపూనగర్‌లోని ప్రధాన రోడ్డులో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. రోడ్డుపై వెళ్లే వారి వెంటపడి కరిచేందుకు యత్నిస్తున్నాయని స్థానికులు చెప్తున్నారు.
- వాజ్‌పాయినగర్, సంజీవయ్యనగర్‌లో పారిశుధ్య సమస్యతో ప్రజలు సతమతమవుతున్నారు.
- ప్రతి కాలనీలో డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల నుంచి పూడిక, చెత్తను తీసి రోడ్డుపైనే వేస్తున్నారు. దానిని అక్కడి నుంచి తీయకపోవడంతో దుర్వాసన వస్తోందని, ఎవరైనా పూడికను తీయమని మున్సిపల్ సిబ్బందిని అడిగితే గొడవకు దిగుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.
- సంజీవయ్యనగర్‌లో దశాబ్దాల క్రితం అప్పటి జనాభాకు అనుగుణంగా వేసిన డ్రైనేజీ పైప్‌లైన్‌ను ఇప్పటికీ ఆధునికీకరించలేదు. ఇపుడు జనాభా పెరగడంతో మ్యాన్‌హోళ్ల నుంచి లీకేజీలు జరుగుతున్నాయి. ఒక్కోసారి మురుగు ఇళ్లలోకి తిరిగి వస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

పట్టించుకోవడం లేదు

మా కాలనీలో దశాబ్దాల క్రితం వేసిన భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ ఇప్పటి జనాభా అవసరాలకు సరిపోవడం లేదు. మురుగునీరు సాఫీగా ముందుకు వెళ్లకపోవడంతో ఒక్కోసారి ఇళ్లలోకి రివర్స్‌లో రావడంతో పాటు రోడ్లపై పారుతోంది. అదే విధంగా వీధి కుక్కల బెడద తీవ్రంగా మారింది. సంబంధిత అధికారులకు తెలిపినా పట్టించుకోవడంలేదు.

- శ్రీధర్, సంజీవయ్యనగర్ వాసి

పరిష్కరిస్తాం..



ప్రతి కాలనీ, బస్తీల్లో ఉన్న సమస్యలను ప్రజలు మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాం. కాలనీల్లో మౌలిక వసతులను కల్పించడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం.

- నర్సింహ, డీసీ, కుత్బుల్లాపూర్



బ్యాంక్ కాలనీ రోడ్డు పక్కన ప్రమాదకరంగా మారిన చెట్టు మొదలు

మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): మురుగు నీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపుతానని బీఆర్ఎస్ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని అపర్ణ ఫామ్‌గ్రోలో ఆదివారం ఆయన స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అపర్ణ ఫామ్‌గ్రోలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానని, కొంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. కాలనీలో మురుగు నీటి సమస్య తలెత్తకుండా అధికారులతో సమావేశం నిర్వహించి, ప్రణాళికలు రూపొందించాలని ఆదేశిస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, మాజీ చైర్మన్ శ్రీశైలంయాదవ్, మాజీ వైస్ చైర్మన్ గంగయ్యనాయక్, ప్రభాకర్‌రెడ్డి, వినోద్, దప్పు కిరణ్, లక్ష్మణ్‌గౌడ్, వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీదర్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

'డబుల్' ఇళ్లకు రోజు విడిచి రోజు నీరు

● నాయకులకు అధికారుల హామీ

నిజాంపేట్, మే 11(ఆంధ్ర జ్యోతి): డి.పోచంపల్లిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయంలో నీటి సమస్యతో సతమతం అవుతున్నామని, పరిష్కరించాలని డబుల్ బెడ్‌రూమ్ నివాసితులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి, మేడ్చల్ గ్రంథాలయ చైర్మన్ బొంగు నూరి శ్రీనివాసరెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. స్పందించిన వారు డబుల్ ఇళ్లలో నీటి సమస్యపై మున్సిపల్ అధికారులతో చర్చించారు. ట్యాంకర్ల ద్వారా లక్ష లీటర్ల మంచి నీటిని రోజు విడిచి రోజు సరఫరా చేస్తామని అధికారులు వారికి హామీ ఇచ్చారు. డబుల్ ఇళ్ల వారికి నీటి సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని అధికారులు చెప్పారు.

దిష్టిబొమ్మల్లా 'స్వచ్ఛ టాయిలెట్స్'



కైసర్‌నగర్‌లో నిరుపయోగం ఉన్న స్వచ్ఛ టాయిలెట్స్ డబ్బా

గాజులరామారం, మే 11 (ఆంధ్రజ్యోతి): ప్రజల సౌకర్యార్థం లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన స్వచ్ఛ టాయిలెట్స్ నిరుపయోగంగా మారాయి. గాజులరామారం డివిజన్‌లోని కైసర్‌నగర్, దేవేందర్‌నగర్, మహాదేవపురం చౌరస్తాల్లో ఉన్న టాయిలెట్స్ డబ్బాలు తుప్పు పట్టిపోయాయి. అందులో ఉన్న సామగ్రిని దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ టాయిలెట్స్ నిర్వహణను అధికారులు పట్టించుకోకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొందని కైసరన్‌నగర్ వాసులు తెలిపారు. ప్రధాన కూడళ్లు, మూలమలుపుల వద్ద ఈ డబ్బాలు ప్రస్తుతం దిష్టి బొమ్మల్లా దర్శనమిస్తున్నాయని వారు పేర్కొన్నారు.

గంజాయి, హాష్ ఆయిల్ విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

● పరారీలో మరో ఇద్దరు

పేట్‌బషీరాబాద్, మే 11(ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో గంజాయి, హాష్ ఆయిల్ అమ్ముతున్న ముఠాలపై ఎస్‌టీఎఫ్‌ఏ బృందం దాడి చేసింది. ఇద్దరిని అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. పట్టుబడ్డ వ్యక్తి నుంచి రూ. 3 లక్షల విలువ చేసే 300 గ్రాముల హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకుంది. ఎస్‌టీఎఫ్‌ఏ టీమ్ లీడర్ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్‌లోని అయోధ్యనగర్‌లో హాష్ ఆయిల్ అమ్ముతున్నారనే సమాచారం ఎస్‌టీఎఫ్‌ఏ బృందం దాడి చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకుంది. గాజులరామారం మహాదేవపురం కాలనీకి చెందిన కనతర సుభాష్, మల్కాజిగిరికి చెందిన రామచంద్రరాజుల వద్ద 300 గ్రాముల హాష్ ఆయిల్ లభించింది. వీరిలో రాజు అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు. అదుపులోకి తీసుకున్న వ్యక్తిని కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ కార్యాలయంలో అప్పగించారు. అలాగే, ధూల్‌పేటకు చెందిన అర్జున్‌సింగ్ ఒక కిలో 212 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంజూ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని అంజిరెడ్డి తెలిపారు.



సన్మానం పొందిన తల్లులతో ఆలయ కమిటీ సభ్యులు

అమ్మ ప్రేమ అమృతం లాంటిది

పేట్‌బషీరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): సృష్టిలో అమ్మ ప్రేమ అమృతం లాంటిదని జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పి. ప్రకాశం గుప్తా అన్నారు. మాతృ దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్‌లోని ఆర్యవైశ్య సంఘం భవన్‌లో శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 108 మంది మాతృమూర్తులకు వారి కుమారులు పాదపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఏ లోటు లేకుండా చూసుకోవాల్సి బాధ్యత అందరిపై ఉందన్నారు. తల్లిని ఎంత పూజించినా రుణం తీర్చుకోలేమన్నారు. ముందుగా పాకిస్తాన్ ఉగ్రమూకలపై మన దేశ సైనికుల ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడానికి మాతృమూర్తులు, మహిళల త్యాగముందన్నారు.కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్ గుప్తా, కోశాధి కారి డి.అన్నయ్య గుప్తా, ఆర్ ప్రవీణ్‌గుప్తా, సత్తెయ్యగుప్తా, కైలాసం గుప్తా,గౌడయ్య, రాజయ్య, రజనీ, మేఘమాల, జయశ్రీ తదిరతులు పాల్గొన్నారు.

మాతృమూర్తుల త్యాగం ఎంతో గొప్పది

గాజులరామారం,మే 11(ఆంధ్రజ్యోతి):దేశమాత రుణం తీర్చుకొనేందుకు యుద్ధానికి వెళ్లి, అసువులు బాసిన వీర జవాన్లను దేశానికి అందించిన మాతృమూర్తుల త్యాగం ఎంతో గొప్పదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. మాతృమూర్తుల దినోత్సవం సందర్భంగా గాజులరామారం చిత్తారమ్మ దేవి నగర్, ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్లో మాతృమూర్తులను ఆయన సన్మానించారు.

స్టీల్‌బ్రిడ్జి నిర్మాణం జరిగేనా?

- సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డులో నిత్యం ట్రా'ఫికర్'
- బ్రిడ్జి నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు
- టెండర్ల దశలోనే ఆగిన పనులు
- త్వరగా చేపట్టాలని బీజేపీ ధర్నా

పేట్‌బషీరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్ సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డులో స్టీల్ బ్రిడ్జి నిర్మాణం టెండర్ల దశలోనే ఆగిపోయింది. ఇక్కడ రోడ్డు ఇరుకుగా ఉండటంతో నిత్యం ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.56 కోట్లు మంజూరు చేసింది. నేటికీ పనులు చేపట్టలేదు. ఈ నేపథ్యంలో ఎన్నో ఏళ్లుగా వాహనదారులకు ఇబ్బందికరంగా మారిన సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డులో బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందా.. లేదా అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ జామ్..

సుభాష్‌నగర్‌లోని పైప్‌లైన్ రోడ్డు చాలా సన్నగా ఉండటం, వాహనాల తాకిడి ఎక్కువగా ఉండడం వల్ల ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ జామ్ అవుతోంది. పైప్‌లైన్ రోడ్డులో ట్రాఫిక్ సిగ్నల్ ఉన్నా.. కొందరు వాహనదారులు గ్రీన్ సిగ్నల్ పడేవరకు వేచి ఉండకుండా ఇష్టానుసారంగా దూసుకుపోతున్నారు. దీంతో ఎవరు ఎక్కడి నుంచి వస్తున్నారో తెలియక ఎదురుగా వచ్చే వాహనదారులు అయోమయంలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇది షాపూర్‌నగర్ నుంచి కొంపల్లికి వెళ్లే ప్రధాన రోడ్డు కావడం, దీనికి తోడు చుట్టు పక్కల పారిశ్రామికవాడలు ఉండటం వల్ల వాహనాల తాకిడి ఎక్కువగా ఉంటోంది. ముఖ్యంగా భారీ వాహనాలు వెళ్లే సమయంలో ఇక్కడ ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటోంది.

రూ. 56 కోట్ల అంచనా వ్యయంతో..

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాజెక్టు అధికారులు సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డు ప్రాంతంలో పర్యటించి స్టీల్ బ్రిడ్జి నిర్మాణం కోసం సుమారు రూ. 56 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. గత ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. అయితే, అప్పట్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడంతో టెండర్ల ప్రక్రియ పూర్తి కాలేదు.

● ఈ రోడ్డు 60 ఫీట్లకు విస్తరించాలని అధికారులు ప్రతిపాదించారు. షాపూర్‌నగర్ రంగాభుజంగా థియేటర్ నుంచి జీడిమెట్ల దివాన్‌దాబా వరకు రోడ్డు విస్తరణకు 113 నిర్మాణాలు అడ్డుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణం పనులు జరిగితేనే ఈ ప్రాంతంలో మురుగు నీటి నిర్మాణం పనులు చేపడతామని జలమండలి అధికారులు చెబుతున్నారు. వర్షాలు బాగా పడితే పై నుంచి వచ్చే మురుగునీరు ఇక్కడ రహదారిపై వరదలా పారుతుంటుంది. ఆ సమయంలో ఈ రోడ్డుపై వెళ్లే వాహనదారుల ఇబ్బందులు వర్ణణాతీతం.



పైప్‌లైన్ రోడ్డులో రాకపోకలు సాగిస్తున్న వాహనాలు

మంత్రికి వినతిపత్రం అందించాం..

సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డు మీదుగా వివిధ జిల్లాలు, రాష్ట్రాలకు వెళ్లే వాహనాలు ప్రయాణం చేస్తుంటాయని, ఇక్కడ నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును కలిసి వివరించాం. ఇక్కడ ప్రతిపాదించిన స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభిచేలా చూడాలని వినతి పత్రం అందజేశాం. అధికారులు ఇక్కడి ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని వెంటనే బ్రిడ్జి పనులు చేపట్టాలని కోరుతున్నా.

- శ్రావన్‌కుమార్, స్థానికుడు

బీజేపీ ధర్నా

నిధులు మంజూరైనా బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకులు ఇటీవల ధర్నా నిర్వహించారు. అనంతరం కుత్బుల్లాపూర్ సర్కిల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు.